**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ: 31.10.2024** **సమయం 12.30 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. రాబోయే 25 ఏళ్లలో వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు జాతీయ సమైక్యతా స్ఫూర్తి చాలా కీలకమని - ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

2. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ రోజు నుండి రెండు రోజుల పాటు గుజరాత్ లో పర్యటిస్తారు.

3. మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా దేశ ప్రజలు ఈరోజు ఆమెకు ఘనంగా నివాళులర్పిస్తున్నారు.

4. దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

------------

## PM EKTA DIVAS ADDRESS

దేశ సమగ్రతను విచ్ఛిన్నం చేసే దుష్ట శక్తుల పట్ల ప్రజలు జాగరూకతతో ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హెచ్చరించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా గుజరాత్‌లోని కేవడియాలోని ఏక్తా నగర్‌లో జరిగిన రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రధానమంత్రి - రాబోయే 25 ఏళ్లలో వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు జాతీయ సమైక్యతా స్ఫూర్తి చాలా కీలకమని అన్నారు. గత పదేళ్లలో తమ ప్రభుత్వం అన్ని విధానాలు, నిర్ణయాల్లో దేశ సమైక్య స్ఫూర్తిని అనుసరిస్తోందని పునరుద్ఘాటించారు.

**.....బైట్......**

దేశం ముందు అనేక సవాళ్లు ఉన్నాయని, అవి దేశ ఐక్యత, భద్రతకు ముప్పుగా పరిణమిస్తున్నాయని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, భిన్నత్వంలో ఏకత్వ స్ఫూర్తిని స్వీకరించాలని ప్రధాన మంత్రి కోరారు.

భారతదేశం ప్రపంచ అగ్రగామిగా ఎదుగుతోందని - కొత్త చరిత్ర లిఖించబడుతుందని మోదీ అన్నారు. ప్రపంచ అస్థిర పరిస్థితుల మధ్య - దేశం ఈనాడు ప్రగతిశీలంగా, వివేకవంతంగా, అందరినీ కలుపుకొని, వేగవంతంగా అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని అన్నారు.

దేశాన్ని ఏకీకృతం చేయడంలో సర్దార్ పటేల్ చేసిన అమూల్యమైన సహకారాన్ని గుర్తుచేసుకుంటూ... మోదీ, వచ్చే రెండేళ్లలో సర్దార్ పటేల్ 150వ జయంతిని దేశవ్యాప్తంగా జరుపుకుంటామని చెప్పారు.

కాగా, ఈ ఉదయం, ఏక్తా నగర్‌లోని ఐక్యతా విగ్రహం వద్ద సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ప్రధాని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజలచేత ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ఏక్తా దివస్ పరేడ్‌ను వీక్షించారు. ఈ సంవత్సరం ఏక్తా దివస్ పరేడ్‌లో - 9 రాష్ట్రాలు, 1 కేంద్రపాలిత ప్రాంత పోలీసు దళం, 4 కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, NCC తో సహా, 16 కవాతు బృందాలు పాల్గొన్నాయి. కవాతులో NSG హెల్ మార్చ్ బృందం, BSF, CRPF మహిళలు, పురుషుల బైకర్ల డేర్‌డెవిల్ షో - ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. BSF కు చెందిన ఇండియన్ మార్షల్ ఆర్ట్స్, పాఠశాల పిల్లలచే పైప్డ్ బ్యాండ్ షో, భారత వైమానిక దళానికి చెందిన 'సూర్య కిరణ్' ఫ్లైపాస్ట్ కూడా ఈ పెరేడ్ లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. (NSD)

---------------

## PREZ - VP – PATEL

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా న్యూఢిల్లీలోని పటేల్ చౌక్‌లోని ఆయన విగ్రహానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ ఈరోజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ

సందర్భంగా రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ, సర్దార్ పటేల్ గొప్ప దేశభక్తుడు, ప్రముఖ దేశ నిర్మాత అన్నారు. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖర్ మాట్లాడుతూ, దేశ పటిష్టత పట్ల సర్దార్ పటేల్ కు ఉన్న దృక్పథం - జాతీయ స్ఫూర్తిని పెంపొందించడానికి - ప్రజలకు స్ఫూర్తి నిస్తుందన్నారు. రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా, సర్దార్ వల్లభాయ్ పటేల్ వారసత్వాన్ని నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ ప్రతిన పూనాలని ఉపరాష్ట్రపతి కోరారు. (NSD)

---------------

**AMIT SHAH- GUJARAT**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ రోజు నుండి రెండు రోజుల పాటు గుజరాత్ లో పర్యటిస్తారు. ఈ సందర్భంగా ఆయన బోటాడ్ లోని సాలంగపూర్ లో ప్రసిద్ధ కష్టభంజన్ హనుమాన్ జీ దేవాలయం వద్ద శ్రీ గోపాలనంద స్వామీ యాత్రి భవన్ ను ప్రారంభిస్తారు. రేపు అహ్మదాబాద్ లో పెరానా వద్ద వ్యర్థాల నుంచి ఇంధనం తయారుచేసే అతి పెద్ద ప్లాంట్ ను ప్రారంభిస్తారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో 375 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ప్లాంట్ 1000 టన్నుల ఘన వ్యర్థాల నుండి 15 మెగావాట్ల ఇంధనాన్ని ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. (NSD)

---------------

**INDIRA GANDHI - DEATH ANNIV.**

మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా దేశ ప్రజలు ఈరోజు ఆమెకు ఘనంగా నివాళులర్పిస్తున్నారు. ఢిల్లీలోని శక్తి స్థల్‌లో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, ఇతర సీనియర్ నేతలు ఇందిరాగాంధీకి నివాళులర్పించారు. ఇందిరాగాంధీ స్మారకం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా ఇందిరా గాంధీకి నివాళులర్పించారు. దేశంలోని ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు, బలమైన, ప్రగతిశీల భారతదేశాన్ని నిర్మించడంలో ఇందిరా గాంధీ కీలక పాత్ర పోషించారని సామాజిక మాధ్యమం పోస్ట్‌లో ఖర్గే అన్నారు. (NSD)

---------------

**TELANGANA BANNS MAYONNAISE SAUCE**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పచ్చి గుడ్లతో తయారు చేసిన మయోనైస్ సాస్ ఉత్పత్తి, అమ్మకం నిల్వలను నిషేధించారు. ప్రజారోగ్య ప్రమాదాలను నివారించే దిశగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి డి.రాజ నరసింహ నిన్న సాయంత్రం ఆహార భద్రతా శాఖ అధికారులతో సమీక్షించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆహార భద్రత కమీషనర్ నిషేధ ఉత్తర్వులు జారీ చేయగా, నిషేధం తక్షణమే అమలులోకి వచ్చింది. ఆహార భద్రత ప్రమాణాల చట్టం, 2006లోని సెక్షన్ 30 (2) (a) ప్రకారం ఈ నిషేధం ఒక సంవత్సరం పాటు అమల్లో ఉంటుందని ప్రభుత్వ ఉత్తర్వులలో పేర్కొన్నారు. కబాబ్‌లు, పిజ్జాలు, బర్గర్‌లు శాండ్‌విచ్‌లతో

పాటుగా ఉపయోగించే ఈ జనాదరణ పొందిన పదార్థం  రాష్ట్రంలో కల్తీ ఆహారాన్ని తిని ఫుడ్ పాయిజనింగ్‌కు గురైన సంఘటనల తరువాత, పచ్చి గుడ్లతో తయారు చేసిన మయోనైస్ సాస్‌ను నిషేధిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆకాశవాణి ప్రతినిధి తెలిపారు.      (NSD)

---------------

**PREZ- DIWALI**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దీపావళి సందర్భంగా దేశ పౌరులకు శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి ఆనందకరమైన  ఉత్సాహంతో కూడిన పండుగ అని, ఇది అజ్ఞానంపై జ్ఞానం  చెడుపై మంచి విజయానికి ప్రతీక అని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని మన మనస్సాక్షిని వెలిగించాలని, ప్రేమ, కరుణను అలవర్చుకోవాలని, సామాజిక సామరస్యాన్ని పెంపొందించుకోవాలని, ఈ పండుగ అణగారిన పేదలకు సహాయం చేయడానికి   వారితో మన ఆనందాన్ని పంచుకోవడానికి కూడా ఒక అవకాశాని కలిపిస్తోందని అన్నారు. కాలుష్య రహిత దీపావళిని జరుపుకోవాలని, ఆరోగ్యవంతమైన, సంపన్నమైన బాధ్యతాయుతమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రతిజ్ఞ చేయాలని రాష్ట్రపతి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.       (NSD)

---------------

**VP-DEEPAWALI**

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ కూడా దీపావళి సందర్భంగా దేశ పౌరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దీపావళిని భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయ ప్రవాసులు భక్తితో ఆనందంతో జరుపుకుంటారని చీకటిపై వెలుగు, నిరాశపై ఆశ, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీకగా ఈ పండుగ నిలుస్తుందని అన్నారు. (NSD)

---------------

**DAY PM - DIWALI**

దీపావళి సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా పోస్ట్‌లో, పౌరులందరికీ ఆరోగ్యకరమైన, సంతోషకరమైన సంపన్నమైన జీవితాన్ని గడపాలని మోదీ ఆకాంక్షించారు.       (NSD)

---------------

**టి టీ డీ**

తిరుమల తిరుపతి దేవస్థానం 24 మంది సభ్యులతో పాలకమండలిని ఏర్పాటు చేసింది. ఆంధ్రప్రదేశ్ కు చెందిన ముగ్గురు, తెలంగాణ నుంచి ఐదుగురు, కర్ణాకటక నుంచి ముగ్గురు, తమిళనాడు నుంచి ఇద్దరు, గుజరాత్, మహారాష్ట్ర నుంచి ఒక్కొక్కరికి బోర్డు అవకాశం కల్పించింది. బోర్డు ఛైర్మన్‌గా బి.ఆర్.నాయుడు

నియమితులు అయ్యారు. తెలంగాణ నుంచి ఎన్. నర్సిరెడ్డి, బి. మహేందర్ రెడ్డి, భారత్ బయోటెక్ జేఎండీ వై.సుచిత్ర, ఎ.రంగశ్రీ, ఆనందసాయి బోర్డు సభ్యులుగా నియమితులయ్యారు. భక్తులకు గంటలోగా దర్శనం పూర్తి కావాలనేది తన ఆలోచన అని, దర్శనం విషయంలో గతంలో మాదిరి టోకెన్లు ఇచ్చే ఆలోచన చేస్తామని బోర్డు ఛైర్మన్ బి.ఆర్.నాయుడుతెలిపారు. (DESK)

---------------

**ANKIT DP-I 31.10.2024**

**INDIRA GANDHI - DEATH ANNIV.**

Nation is remembering former Prime Minister Indira Gandhi on her death anniversary today. Congress leader Rahul Gandhi and other senior leaders of the party paid their tributes to Indira Gandhi at Shakti Sthal in Delhi. A cultural program was also organized at Indira Gandhi Memorial.

Congress President Mallikarjun Kharge also paid tributes to Indira Gandhi. In a social media post, Mr Kharge said, Indira Gandhi had played an important role in preserving the unity and integrity of the country and in building a strong and progressive India.

**<><>DIPENDRA/1041**

**ANKIT P-I 31.10.2024**

**PREZ - VP - PATEL**

President Droupadi Murmu and Vice President Jagdeep Dhankhar today paid floral tributes to Sardar Vallabhbhai Patel at his statue at Patel Chowk in New Delhi on his birth anniversary.

President Murmu said, Sardar Patel was a great patriot and a leading nation builder.

Vice President Jagdeep Dhankhar said that Sardar Patel's vision of a strong, united Bharat inspires people to foster harmony, exclusivity and national pride. On Rashtriya Ekta Diwas, the Vice President urged everyone to take pledge to uphold Sardar Vallabhbhai Patel legacy of unity.

**<><>DIPENDRA/1032**

**ANKIT::KAVITA DP-I 31.10.2024**

**PM EKTA DIVAS ADDRESS**

Prime Minister Narendra Modi today emphasized the spirit of unity and warned the countrymen against divisive powers that aim to break the integrity of the nation. Addressing the Rashtriya Ekta Diwas celebrations in Ekta Nagar, Kevadiya of Gujarat, on the birth anniversary of Sardar Vallabhbhai Patel, the Prime Minister underscored that the spirit of national unity is crucial for achieving the vision of Viksit Bharat over the next 25 years. He stated that during the last ten years, his government has been